# రైతాంగపు 'చలో ఢిల్లీ'పై కేంద్ర ప్రభుత్వ, పోలీసు నిర్బంధం, అణచివేత చర్యలను వ్యతిరేకించండి

**కేంద్రప్రభుత్వం** ఇటీవల ముందుకు తెచ్చిన వ్యవసాయక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక మూడు ప్రజావ్యతిరేక చట్టాలను రద్దుచేయాలనే ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాపితంగా రైతాంగం – ప్రధానంగా పంజాబ్, హర్యానా తదితర ఉత్తరాది రాష్ట్రాల రైతాంగం – గత 5, 6 నెలలుగా నిరంతరాయ నిరసనాందోళనలు సాగిస్తున్నారు. వందలాది రైతుసంఘాలతో కూడిన ఏఐకెఎస్‌సిసి ఇచ్చిన నవంబర్ 26, 27 తేదీల్లో 'చలో ఢిల్లీ' పిలుపుకు లక్షలాదిగా రైతాంగం కదిలి వీధుల్లోకి వచ్చారు. ఢిల్లీ వైపుగా సాగే రైతాంగంపై పోలీసులు విరుచుకుపడి పలుమార్లు లాఠీఛార్జీ, జలఫిరంగులు, భాష్ప వాయువులను ప్రయోగించినా లెక్కచేయకుండా రైతాంగం ఢిల్లీకి చేరుకున్నారు. కార్మికవర్గం, ఇతర పీడిత వర్గ ప్రజానీకం వీరికి సంఘీభావంగా నిలుస్తున్నారు. రైతాంగ ఆందోళనపై, ప్రదర్శనకారులపై కేంద్ర ప్రభుత్వ పోలీసు బలగాల క్రూరమైన దాడిని ఏఐకెఎమ్‌కెఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మూడు ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకోవాలని డిమాండు చేస్తున్నది.

**ఎస్.ఝూన్సి**

**28-11-2020** — కో-కన్వీనర్, ఏఐకెఎమ్‌కెఎస్

★ ★ ★